
www.appgv.org

appgv.email@gmail.com



# ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి
సమస్తమూ నిండిఉన్న
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని
నా యజమానిగా స్వీకరిస్తున్నాను.
సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా
నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.
నా సమస్తానికి ప్రభువు అయిన
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి
నా కృతజ్ఞతలు.

# ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయుటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం


గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త: ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్‌సింగ్

గిరిధర్‌వాణి సత్యవర్ష
9-62-77, డైస్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ-1
ఫోన్: 0866-3294745

ఈ సంచిక ప్రాప్తిస్థానము



Copy Rights Reserved



వెల : రూ. 25/-
పోస్టేజ్ అదనం

శ్రీ బి. గిరిధర్ సింగ్,
గిరిధర్‌వాణి సత్యవర్ష 9-62-77,
ఇస్లాంపేట, విజయవాడ-520 001. ✆:0866-3294745, 6545745
గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్: 08645-273373

website : www. appgv.org
email : info @ appgv.org.    appgv@ yahoo.co.in




# పుస్తక పరిచయం

భగవంతుడితో నిరంతరమూ అనుసంధానంలోనే వుండాలి అనేది అనేకమంది అభిలాష. అయితే ఆ అనుసంధానం ఎక్కడ జరుగుతుంది? ఎలా జరుగుతుంది? దానిని ఎలా నిలుపుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానమే "పరిశుద్ధత" అనే నామంతో విడుదల అయిన ఈ పుస్తకం.

-గిరిధర్‌వాణి ఆనందనందనం.

# పరిశుద్ధత

## నర నారాయణుల అనుసంధాన కర్త

ప్రేమ జీవి యొక్క నిరంతర సహచరి.

భగవంతుడు ప్రతి జీవిని సమానంగా ప్రేమిస్తూనే వున్నారు. జీవి ఆ ప్రేమను స్వీకరించినా, లేకపోయినా; అసలు గుర్తించ లేక పోయినా కూడా తన ప్రేమను భగవంతుడు వర్షిస్తూనే వున్నారు. ఇదే ఆయన నిరాధారంగా కురిపిస్తున్న కృపకు నిదర్శనం.

ఆయన కురిపిస్తున్న ప్రేమలో ఓలలాడి, ఉద్ధరింపు పొందుతున్నది మాత్రం పరిశుద్ధత కలిగిన జీవే.

పరిశుద్ధతలో నిలిచిన జీవికే భగవంతుడి ప్రేమ ఏ అంతరాయం లేకుండా నిరంతరం అందుతోంది.

కర్మలు- ఋణాల ద్వారా అందే ప్రేమకు ఆ కర్మలు- ఋణాలే వారధి. కానీ భగవంతుడి ప్రేమకు, దాన్ని అందుకునే జీవికి మాత్రం పరిశుద్ధతే వారధి. పరిశుద్ధతే అనుసంధాన కర్త. అసలు పరిశుద్ధత అంటే ఏమిటి? అది జీవికి, ప్రేమకు మధ్య ఎలా అనుసంధాన్ని కలిగిస్తోంది? ఏ ఏ దశలలో పరిశుద్ధతను ఎలా Maintain చేసుకోవాలో తెలుసుకుంటే జీవి, జీవితం ఒక ప్రేమ యాత్రే!

1. సహజంగా మనం చేస్తున్న ప్రక్రియ :- (Observe- absorb- adopt- apply) భగవంతుని గమనించటం, గ్రహించటం, ఆ లక్షణాన్ని అపాదించుకోవటం, అవసరం వచ్చినప్పుడు ఆ లక్షణాన్ని వాడుకలోకి తెచ్చుకోవటం.

ఇందులో మొదటిది అయిన Observance దగ్గర పరిశుద్ధత వుంటే మిగతా



పనులన్నీ Perfect గా జరుగుతాయి.

Observance (గమనించటం) దగ్గర పరిశుద్ధతని ఎలా నిలుపుకోవటం అంటే:-

**a) మనలో నుంచీ బాబా మనకోసం చేసే పనులనే Observe చేయాలి, మనలో నుంచీ బాబా ఇతరుల కోసం చేసే పనులను మనం Observe చేయకూడదు.**

**b) బాబా వల్ల పుట్టిన వాటిని కాక పుట్టించిన బాబానే Observe చేయాలి.**

**c) అందరిలో బాబా వున్నా మనం గమనించాల్సింది మనలోని మన యజమానినే.**

**వివరంగా తెలుసుకునే ప్రయత్నం చేస్తే:**

**a) మనలో నుంచి బాబా, మనకోసం చేసే పనులు అంటే-**

→ సమయానుకూలంగా స్ఫూర్తి రూపంగా ఒక ఆలోచనను, సలహాను ఇవ్వడం.

→ ఏ సమస్యలో ఇరుక్కోకుండా చతురతతో మెలగడం (జీవి ప్రమేయం లేకుండా)

→ జీవి మీద ఏ ఛాయా పడకుండా తేలికగా వుంచడం. లాంటివి (ఛాయ అంటే మంచే కానీ, చెడే కానీ దేనిదైనా ప్రభావం)

ఇవి Observe చేస్తే, "నా యజమాని నాలో, నాతో వున్నారు. నన్ను కాపాడుతున్నారు, నన్ను ప్రేమిస్తున్నారు. నన్ను రక్షణలో నిలిపి ఉద్ధరిస్తున్నారు" అని జీవి గ్రహిస్తుంది. ఆ ప్రేమ స్వరూపి అయిన బాబానే adopt చేసుకుంటుంది. ఆ ప్రేమ స్వరూపిగానే ప్రేమతో వ్యవహరిస్తుంది జీవి. ఆ ప్రేమను పొందటానికి జీవి సదా చైతన్యంతో వుండటం practice అవుతుంది. దానితో "నిత్య జీవి" అనే దశకు పునాది ఏర్పడుతుంది.

తన యజమానిని సదా అనుభవిస్తూ, ఆయన ఉనికిని (existence) సదా

feel అవుతూ జీవి కూడా real existance లోకి వెళ్ళడానికి పునాది ఏర్పడుతుంది.

జీవి తనలోనే తననీ, తన యజమానినీ feel అవ్వడం start అవుతుంది. తనలోనే నరుడినీ– నారాయణుడినీ గుర్తించటం start అవుతుంది.

**మనలో నుంచీ బాబా, ఇతరుల కోసం చేసే పనులు అంటే:–**

→ ఇతరులపై ప్రేమ చూపడం

→ ఇతరులకు సహాయ, సహకారాలు అందించటం.

→ ఎవరి సమస్యనైనా spontanious గా పరిష్కరించటం లాంటివి.

ఇవి Observe చేస్తే, "నాలోనే దేవుడు వున్నాడు. నేనే దేవుడు. నాలో నుంచే అంతా పరిష్కారం అవుతోంది. నా వల్లే అంతా జరుగుతోంది" అని జీవి గ్రహిస్తుంది. బాబా చేస్తున్న పనుల result ని adopt చేసుకుంటుంది. "ఆ result ఇచ్చినది నేనే" అన్నట్లు వ్యవహరిస్తుంది జీవి. అది జీవికి అహంకారంగా అన్వయింపబడి, అహంకారిగా జీవి మారుతుంది. దానితో జీవిలో నుంచీ బాబా పనులు చేసుకోవటం ఆపేస్తారు. అయినా జీవి అది గుర్తించుకోక అహంకారిగానే వుంటూ వుంటుంది. భగవంతుడికి, జీవికి Gap ఏర్పడుతుంది. అనుసంధానం అవ్వదు. అక్కడ బాబా అదృశ్యుడే అంటే అధోగతి Start అయిపోయింది. ఫలం అందకుండా అన్ని రకాల నాశనం Start అయిపోతుంది. కాబట్టి observance లో పరిశుద్ధత వుంటేనే true result అందుతూ, సదా జీవి బాబాతో అనుసంధానంలో వుంటుంది.

**బాబా వల్ల పుట్టిన వాటిని కాక పుట్టించిన బాబానే observe చేయాలి" అనే మాట యొక్క వివరణలోకి వెళ్తే:–**

బాబా వుండటం వల్ల పుట్టినవి:



ఆనందం, సంతోషం, ప్రేమ, కీర్తి, ఐశ్వర్యం.

వీటిని observe చేస్తే అవి జీవిని dominate చేస్తాయి. లేదా జీవిని వ్యసన పరుడుగా చేసుకుని తమకు బానిసగా చేస్తాయి. ఆనందంలో, కీర్తిలో, ప్రేమలో పడిన జీవి తనను తను మరచి పోతుంది. వాటిని ఆస్వాదిస్తూ హరించుకు పోతుంది. దాంతో బాబాతో అనుసంధానం దెబ్బతింటుంది. మళ్ళీ మళ్ళీ ఆనందం, సంతోషం, ప్రేమ, కీర్తి, ఐశ్వర్యం పుట్టవు. బాబాతో అనుసంధానం వుంటే కదా అవి పుట్టేది. వాటి ఆస్వాదనకు వ్యసనంగా మారిన జీవికి అది అందక పిచ్చి ఎక్కినట్లు వుంటుంది. బాబా వల్ల పుట్టినవి జీవి దాహాన్ని తీర్చవు. బాబా వున్నారు కాబట్టి అవన్నీ వుంటాయి కానీ వాటితో జీవికి సంబంధం లేదు.

వాటిని కాక బాబానే observe చేయడం అంటే:– నీకు ఆనందం మళ్ళీ మళ్ళీ కావాలి. అనిపించకూడదు. "ఈరోజు ఆనందంగా వుంది, నిన్న లేదు" ఇలాంటి గ్రహింపు రాకూడదు. "నన్ను అందరూ ఒప్పుకుంటున్నారా?" అనే verification వుండకూడదు. "నేను ప్రేమించబడుతున్నానా?" అనే సందేహం వుండకూడదు. దేనినీ కావాలనుకోకూడదు. వద్దు అనుకోకూడదు. ఇలా వుంటే మన గమనింపు బాబా మీదే వుంటుంది. బాబా పుట్టించిన విషయాలపై కాక అప్పుడు జీవి సదా చైతన్యంలో బాబా అనుసంధానంలో వుంటుంది. అదే బాబా విషయాలు observe చేస్తే వాటికి బానిస అయిపోతుంది. అప్పుడు అక్కడ యజమాని వుండరు.

c) అందరిలో బాబా వున్నా మనం గమనించాల్సింది మనలో వున్న మన యజమానిని:–

అందరిలో బాబా వున్నా అందరిలోనూ బాబా అఖండంగా పరిపూర్ణంగా వుండరు కదా! ఉన్నా కూడా ఎక్కడో అఖండంగా వున్న బాబాకంటే, మన యజమానితో మనకున్న అఖండమైన అనుసంధానమే మనకు మేలు చేస్తుంది. అందరిలో వున్న

బాబాను గమనిస్తూ శరణాగతి చేసుకుంటూ పోతే మన శక్తి-యుక్తుల చుట్టూ అనేక imprints (భావాలు) పడిపోతాయి.

మనలో వున్న యజమానిని అలా ఎక్కడా ఇరికించకుండా, ఆయనపై ఏ భావాలు దకుండా కాపాడుకోవడమే మన యజమానిని మనం గమనించడం.

ఇలాంటి గమనింపు చేయకపోతే, ఊరంతా బాబాలే వున్నా జీవికి తన హృదయపు గుడిలో వున్న బాబాతో మాత్రం అనుసంధానం వుండదు.

సమస్తాన్ని కలిగి వుండి, సమస్తంలో నిండి వున్న అఖండ- పరిపూర్ణ పరబ్రహ్మ యజమాని అని జీవి గుర్తులో వుంచుకుంటే అది చాలు. సర్వాధారుడికి శరణాగతి చేస్తే చాలు. ఆయన ధరించిన వాటిని ఎన్నింటికని శరణాగతి చేస్తాం! observance లో ఈ మూడు రకాలైన పరిశుద్ధతా maintain చేసుకుంటే జీవి సదా వుంటూ నిత్య జీవిగా ఎదగటం మొదలవుతుంది. యజమానీ జీవితో సదా link లో వుంటారు. జీవిలోనే నర-నారాయణుల జోడి develop అవటం మొదలవుతుంది. లేదంటే జీవి తను కూర్చున్న కొమ్మను తనే నరుక్కున్నట్లు అవుతుంది. భగవంతుడి ప్రేమ అందదు. జీవి ఉద్ధరింపు జరగదు. జీవి పతనమయిపోతుంది.

## II. ప్రార్థనలో పరిశుద్ధత:

"తండ్రీ! నువ్వు నాకన్నీ సమకూర్చావు. నేనే నువ్వు సిద్ధం చేసిన వాటిని అందుకోలేక ఇబ్బంది పడుతున్నాను. (అని ఆ ఇబ్బంది ఏంటో చెప్పుకోవాలి). నీ ప్రేమకూ నాకూ మధ్యన అడ్డు వస్తున్న నా విషయమేమిటో దానిని తొలగించి నన్ను కాపాడవా!" ఈ ప్రార్థనలో ఎంత పరిశుద్ధత వుందో కదా!

"భగవంతుడు నన్ను ప్రేమిస్తున్నార"నే ఒప్పుదల కనిపిస్తోంది. భగవంతుడు యజమాని, ఆయన అన్నీ సిద్ధంచేసే వుంచారనే విశ్వాసం కనిపిస్తోంది. "నాదే తప్పు"



అయి ఉంటుందనే నిజాయితీ కనిపిస్తోంది. అంటే భగవంతుడు ఏలోటూ చెయ్యడనే నమ్మకం వుంది. భగవంతుడే తొలగించాలి అనే శరణాగతిలో ఆయన సర్వ సమర్థతను గమనించిన తీరు కన్పిస్తోంది. ఆయన మేలే చేస్తారని తెలిసికున్నట్లు కనిపిస్తోంది. ఈ రకమైన ప్రార్థన భగవంతుని ప్రేమకు, జీవికి మధ్యన అనుసంధానాన్ని పెంచుతుంది. ఖచ్చితంగా ఇలా నే చెయ్యాలని కాదు. భగవంతుడు అర్థమయ్యే కొద్దీ మరింత పరిశుద్ధంగా ప్రార్థించగలదు జీవి. ఈలోగా పైన తెలియబడిన ప్రార్థన విధానం అవలంబిస్తే మంచిది.

"బాబా! నేను నిన్ను ఇంత నమ్మాను, నాకు ఈ పని చేసిపెట్టవా" అంటే బాబాను మభ్యపెడుతున్నట్లేగా! బాబా నిరాధారంగా కృపను వర్షిస్తుంటే నమ్మకాన్ని అర్హతగా చూపి demand చేసినట్లే!

"బాబా! నీకు ఇది ఇస్తాను, నా పని చేసిపెట్టవా" అన్నా బాబాను తక్కువగా అంచనా వేసినట్లే! మనమిచ్చే తాయిలానికి tempt అవ్వటానికి ఆయనకేమన్నా లోటు వుందా!

"బాబా! నువ్వు మాట ఇచ్చావుగా ఎందుకు చెయ్యవు? అని ప్రశ్నిస్తే ఆయనని నిలదీసినట్లే కదా!

ఏడుస్తూ ప్రార్థిస్తే ఆయన కరిగిపోతారా?

మనలని తక్కువ చేసుకుని ఆయనని హెచ్చించి ప్రార్థించాలి కానీ ఆయనకు ఎలా చెయ్యాలో plan చెప్పకూడదు. ఇలాంటి ప్రార్థనల వల్ల పని జరగదు, బాబాతో అనుసంధానం కలుగదు. జీవికి కావల్సిన సహాయాన్ని

నిన్న చేసింది బాబానే అనే **కృతజ్ఞత,**

ఈరోజు చేస్తున్నది బాబానే అనే **ఒప్పుదల,**

రేపు చేయబోయేది బాబానే అనే **విశ్వాసం** వున్నంత సేపు ప్రార్థనతో పనిలేదు.

ఎప్పుడైనా, ఏదైనా తేడా వచ్చి, విశ్వాసం సన్నగిల్లి, భయం వేస్తే పైన చెప్పుకున్న మొట్టమొదటి ప్రార్థన తరహాలో ప్రార్థిస్తే బాబాతో అనుసంధానం కలిగి తేడా సమసిపోతుంది.

బాబాకు అసలు ప్రార్థన ఆధారం కాదు కదా! నిరాధారంగా కృపను వర్షిస్తారు కదా! అయితే ప్రార్థన తీరు, మనకు బాబా అర్థమయిన తీరును తెలియచేస్తుంది. కాబట్టి బాబాను అర్థం చేసుకుంటూ ప్రార్థిస్తే మన అంతఃకరణే పరిశుద్ధం కావించబడి, బాబా నిజ లక్షణాలను adopt చేసుకుంటాం. ప్రార్థన వల్ల మనకే మేలు కానీ, బాబా మనం ప్రార్థించినా లేక పోయినా మన తల్లే తిరిగి వున్నారు.

## III. సేవలో పరిశుద్ధత:-

మన దైనందిన జీవితమే ఒక సేవ లాంటిది. మనలని మనం మన యజమాని చేతిలో పనిముట్టుగా వుంచటమే పెద్ద సేవ. యజమాని ప్రభావాన్ని, ఆయన ఉద్దేశాన్ని, మనలో మన జీవితంలో ఫలించనివ్వటమే నిజ సేవ.

జీవి సదా చైతన్యంలో వుంటూ, తనలో తన యజమానిని నిత్యం చూస్తూ ఆయనతో అనుసంధానాన్ని కలిగి జోడీగా వుండటమే పరిపూర్ణ సేవ.

ఈ పరిపూర్ణ సేవలో పరిశుద్ధత అనేది అస్థిరకాలుగా వుండాలి. అంటే ఈ book లో discuss చేసే అన్ని చోట్లా పరిశుద్ధతని maintain చేసుకుంటే పరిపూర్ణ సేవలోనూ పరిశుద్ధతని నిలుపుకోవచ్చు.

ఈ పరిపూర్ణ సేవను పక్కన పెడితే, మనం మందిరంలో, సమాజంలో చేసే సేవలో పరిశుద్ధతను ఎలా నిలుపుకోవాలో చూద్దాం.



"బాబూ! సేటుగారూ!

మనం అందరిలో వున్న బాబాను సేవ చేయడం కాదు, మనలో వున్న బాబానే అందరికీ సేవ చేయనివ్వాలి సార్!" ఇదీ బాబా మాట.

మనం అందరిలో వున్న బాబాను చూస్తూ సేవ చేస్తే, వారికి అలా ఆతిథ్యం ఇవ్వాలి. ఇలాంటి సదుపాయాలు కల్గించాలని ఆలోచిస్తూ plan చేస్తాం. అదే బాబా work out కి అడ్డం అవుతుంది. మనమేదో గొప్ప సేవకులం అని ఎవరికో ఏదో చేసేయాలని అనుకోకూడదు. మనం మన సేవతో ఎవరినీ ఉద్ధరించట్లేదు. అలాగని సేవతో మనల్ని మనమూ ఉద్ధరించుకోవట్లేదు. మనలని ఉద్ధరించేది మన యజమాని కాని మన సేవ కాదు. సేవ ఉద్ధరిస్తుందని నమ్మితే కర్మ, ఋణ మార్గాన్ని అనుసరించినట్లేగా! సేవకు తగ్గ పుణ్యం వస్తుంది. సేవ చేసి ఫలాన్ని త్యాగం చేస్తాం అంటే మనది కర్మఫలత్యాగ మార్గమూ కాదు. మనం అనుసరించేది కర్తృత్వ త్యాగం అంటే పని జరిగే విధి విధానంలో మన ప్రమేయం వుండదు. అంటే success కోసం plan చేసి చెయ్యం. let it work జరగనిస్తే success అదే అందుతుంది.

మనం ఉపాధిగా నిలబడితే పని అదే జరుగుతుంది. మనం జోక్యం చేసుకోకూడదు. మన plan సమర్థత గోరంత బాబా సమర్థత కొండంత, దానిని పనిచేయనీయాలి.

ఇలా let it work జరగనిస్తే సేవలో పరిశుద్ధత నిలుపుకోవచ్చు. సమర్థతనూ పెంచుకోవచ్చు. ఇతరులకు చేసే సేవలో భాగంగా let it work జరుగుతున్నప్పుడు దానిని observe చెయ్యద్దు. ఎందుకంటే ఇంతకు ముందు చెప్పుకున్నాం కదా! మనలో నుంచి బాబా మనకోసం చేసే పనులనే మనం observe చెయ్యాలి. మనలో నుంచి బాబా ఇతరులకు చేసే సేవను మనం observe చెయ్యకూడదు.

సేవ దగ్గర పరిశుద్ధత ఇలా కాపాడుకోవాలి.



## IV కాలానికి సంబంధించి పరిశుద్ధత:-

గతాన్ని బాబాకు దక్షిణగా సమర్పించాలి. గతంలో మనకు మేలు చేసిన బాబా పట్ల కృతజ్ఞతాపూర్వకంగా వుండాలి. గతానుభవాన్ని బట్టి నడవక, బాబాను అనుసరిస్తూ నడవాలి. గతంలో ఎందుకు అలా జరిగింది అని కాక, ఎలా జరిగినా బాబా కాపాడారు అని గుర్తిస్తూ ఉండాలి.

భవిష్యత్తును నడిపేది బాబానే అనే విశ్వాసంతో భవిష్యత్తుపై బెంగ పెట్టుకోకూడదు.

ప్రస్తుత క్షణంలో గతం గురించి, భవిష్యత్ గురించీ చింతించ కూడదు. అలా అనీ present లోనూ వుండద్దు. present లో వున్న మన యజమానిని observe చేస్తూ adopt చేసుకుంటూ వుండాలి.

ఏ ఆలోచన వచ్చినా దానిలో పడో, దానిని తొలగించుకోవాలనే ప్రయత్నంలో పడో కాలాన్ని వృథా చేసుకోకూడదు. కృతజ్ఞత, ఒప్పుదల, విశ్వాసాలలో వుంటూ భూత, భవిష్యత్, వర్తమానాలు అనే త్రికాలాలను పరిశుద్ధ పరుచుకుని సార్థకం చేసుకోవాలి. భూత భవిష్యత్‌ల గురించి మరపు ప్రస్తుతం వున్న బాబా యొక్క ఎరుక కలిగి వుండాలి.

## V ఐశ్వర్యం దగ్గర పరిశుద్ధత:

ఇచ్చేది, ఇచ్చిన దానిని నిలిపేదీ బాబానే అని, ఐశ్వర్యాన్ని observe చెయ్యక బాబానే observe చేస్తే ఐశ్వర్యమే మనకు పరిశుద్ధమైన సేవ చేస్తుంది.

## VI వాక్ పరిశుద్ధం:

బాబా మాట అంటూ మన experience ని కాక, ఆ క్షణంలో ఉన్న బాబాను exhibit అవ్వనివ్వాలి.



negative గా మాట్లాడక ఎప్పుడూ మంచే జరుగుతుందని బాబా సామర్థ్యాన్ని ప్రకటిస్తూ మాట్లాడాలి.

negative ఏవీ బాబా ముందు పనిచేయవని, అవి లేవని కేవలం బాబానే చూస్తుండాలి.

పైన పనులు మంచివే. అయితే వాటిని maintain చేసుకుంటూ క్రమేణా మనలోంచి మన యజమానిని చూడనిచ్చి, మాట్లాడనిచ్చి ప్రకటమవ్వనివ్వాలి. అంటే మనం బాబాని చూస్తూ, వింటూ, గమనిస్తూ వుంటూ వుండి పోవటమే కాక మనలో నుండి బాబా చూస్తూ, వింటూ ప్రకటమయ్యేలా వుండాలి. ఇది పరిశుద్ధత వల్లే సాధ్యం.

మనలో నుంచీ బాబా ప్రకటమయితే అంటే బాబా చూస్తే, వింటే, మాట్లాడితే మనమీద ఏ ఛాయా పడదు. అంటే ఏ imprints పడవు. పనికి కర్మఫలాలు మిగలవు.

అదే మనమే ప్రవర్తిస్తే దాని తగ్గ ఛాయలు పడి ఋణాలు మిగులుస్తాయి.

ఇలాంటి పరిశుద్ధతను maintain చేసుకోవటం వల్ల ఇంద్రియాలు నిశ్చలంగా వుండి బాబాను ఆస్వాదిస్తాయి. observance లో పరిశుద్ధత వల్ల బాబాని మనసు వెంబడిస్తే, బుద్ధి బాబాని గ్రహిస్తూ, చిత్తం ఆయననే record చేస్తుంది. అంటే అంతఃకరణ పరిశుద్ధం కావించబడి బాబాను ఆస్వాదిస్తుంది. ఇప్పటిదాకా పేర్కొన్న:-

గమనింపులో పరిశుద్ధత

ప్రార్థనలో పరిశుద్ధత

సేవలో పరిశుద్ధత

కాలంలో పరిశుద్ధత

ఐశ్వర్యం దగ్గర పరిశుద్ధత

వాక్ పరిశుద్ధతల వలన

జీవి ఇంద్రియాలు, అంతఃకరణ పరిశుద్ధం కావించబడతాయి. అక్కడ "అహం" (నేను అన్నది) పరిశుద్ధంగా వుంటూ బాబాను ఆస్వాదిస్తూ వుంటుంది. బాబాను ఆపాదించుకుంటూ వుంటుంది. ఈ పరిశుద్ధ ఇంద్రియాలు, మనసు, బుద్ధి, చిత్తములే పరిశుద్ధ నరుడిగా నిలుస్తాయి.

ఇప్పటి దాకా చెప్పుకున్న పరిశుద్ధతల వలన జీవిలో పరిశుద్ధ నరుడు నిలుస్తాడు. జీవికి అనేక దశలలో "నేను" అని స్ఫురిస్తూ వుంటుంది కదా వాటిలో ఒక "నేను" ఈ పరిశుద్ధ నరుడు. ఇతడు భక్తుడు, యోగి, ఋషి, ప్రేమికుడు, గురువు, దైవం ఏమీ కాదు. కేవలం భగవంతుడి యొక్క పరిశుద్ధ జతగాడు మాత్రమే. అంటే ఈ నరుడు భక్తిని, ప్రేమని, ఐశ్వర్యాన్ని దేనినీ తనలో reflect కానివ్వడు. కేవలం బాబానే reflect అవ్వనిస్తాడు. నిజ ఆస్వాదనకు ఈ నరుడే పునాది. ఈ దశతో అంతా అయిపోలేదు. ఇక్కడ నుంచే అసలు విషయం మొదలయ్యేది. ఈ నరుడే, బాబాకు జతగాడు. ప్రతి వారిలో ఈ పరిశుద్ధ నరుడు నిలవాలి. పరిశుద్ధ నరుడిని నిలుపుకున్న జీవినే ద్విజుడు అంటారు. ఇహంలోనూ బాబాను ఆనందించాలంటే ఈ పరిశుద్ధ నరుడే ఆధారం.

ఇలా బాబా ప్రేమను పొందటానికి, బాబాతో జతకూడటానికి అవసరమైన నరుడిని నిలిపేది పరిశుద్ధతే కాబట్టి పరిశుద్ధతని నరుడికి నారాయణుడికి వారధి అన్నారు. జీవిలో పరిశుద్ధత వలన నరుడు నిలిచాడు కదా! అదే పరిశుద్ధత వలన నారాయణుడు ఎలా నిలుస్తాడో చూద్దాం ఇక!



## II PART

(జీవిలో నర, నారాయణులు ఎలా నిలుస్తారో, పరిశుద్ధత వారిని ఎలా అనుసంధాన పరుస్తుందో తెలుసుకుంటున్నాం! దానిలో నరుడు పరిశుద్ధంగా ఎలా నిలబడి వుంటాడో చూసాం! ఇక నారాయణుడు ఎలా వుంటాడో చూద్దాం!)

జీవిలో ఇంద్రియాలు, మనసు, బుద్ధి, చిత్తం, నరుడిగా భావిస్తే, అహానికి నిజలక్షణాలు ఆపాదించబడుతూ క్రమేణా అది స్వస్వరూపంగా ఎదిగి సర్వకళా భూషుడైన నారాయణుడిగా భాసిల్లుతుంది. ఈ విధానంలో maintain చేసుకోవాల్సిన పరిశుద్ధత:

### VII. ఆత్మ వద్ద పరిశుద్ధత:

ఇంద్రియాలు, అంతఃకరణ (అహం కాకుండా) అంతా పరిశుద్ధంగా వుండేప్పటికి, అహం ప్రకాశమానమవుతుంది. దానినే ఆత్మ అంటున్నాం. అంటే స్వశక్తి. ఈ స్వశక్తికి ఇంకా పరిధి వుంది, హద్దు వుంది, ఇంకా పరిపూర్ణం కాలేదు. కాబట్టి ఈ స్వశక్తి మీద ఆధారపడి maintain కాకూడదు.

అంటే జీవిలో నుంచే జీవికి సహాయ సహకారాలు అందుతాయి కదా, వాటిని తన కీర్తిగా మహిమగా జీవి గుర్తించకూడదు. ఒకవేళ గుర్తిస్తే "ఆహా! నేను సాధించేసాను" అనే తృప్తి వచ్చి జీవి పురోభివృద్ధి ఆగిపోతుంది.

స్వశక్తికి వున్న జ్ఞానం, ప్రజ్ఞ లాంటి స్వలక్షణాలతో తృప్తి పడకూడదు. ఈ ఆత్మ లక్షణాలతో వెలుగొందుతూ ఆగిపోకూడదు. జీవి ఈ దశకు వచ్చేటప్పటికి సహజంగా వచ్చిన లక్షణాలను సహజంగానే తీసుకుని వుండాలి కానీ వాటిని పట్టి పెట్టుకుని నిలుపుకోకూడదు. మనలో నుంచి బాబా మనకోసం చేసే పనులని observe చేస్తే మనపైన ఇంకోటి వుందని గుర్తొస్తూ స్వ లక్షణాలతో తృప్తి పడదు జీవి.

లేదంటే ఈ దశకు రాగానే జీవికి తృప్తి వచ్చి, ఏదో సాధించానని అనుకుంటూ, అన్నింటా జోక్యం చేసుకోవటంతో పరిశుద్ధత పోయి let it work ఆగిపోతుంది. క్రమేణా పరిశుద్ధ నరుడు కూడా పతనమవుతాడు. ఈదశ అంతా కీలకమైంది. జాగ్రత్తగా వుంటే ముందుకు వెళ్ళటం ఎంత నిశ్చయమో అజాగ్రత్తగా వుంటే పతనమూ అంతే నిశ్చయం. చీకటి తొలగి వెలుతురు సన్నగా start అవుతున్న దశ. ఆ పల్చటి వెలుతురులో మనకు కొంచెంగా కన్పిస్తుంది కానీ మొత్తం కనిపించాలంటే పూర్తిగా వెలుతురు వచ్చి నిలిచిపోవాలి.

చీకటిలో ఏమీ కనపడని జీవికి, సన్నటి వెలుతురులో మసక మసగ్గా కనిపించటం start అయ్యేసరికి, ఇంతకు ముందు కనపడనిది ఏదో కనడినట్లు అనిపించి, తన అభివృద్ధి అయిపోయిందని భావించి, తృప్తి పడిపోతే, తిరిగి చీకటి ఆవరించేస్తుంది. కాబట్టి వెలుతురు పూర్తిగా వచ్చేవరకు, అది తిరిగి పోకుండా నిలిచేవరకు పరిశుద్ధత నిలిచి వుండాలి.

## VII ఇతర శ్రేష్ఠ దశలలో పరిశుద్ధత:-

స్వశక్తి క్రమేణా develop అయితే ఆ దశని బ్రహ్మం అని, ఆ శక్తిని పూర్తిగా ఆపాదించుకుంటూ, తెలియబడుతున్న నిజాన్ని adopt చేసుకున్న దశను శ్రీబ్రహ్మం అనీ,

ఈ లక్షణాలను adopt చేసుకుంటూ ఇంకా తను తనుగా మిగిలి వున్న దశను పరబ్రహ్మం అనీ,

పొందిన అన్ని credits కూడా అంటే సత్య లక్షణాలు అన్నీ కూడా జీవిని వెంబడిస్తే దశని అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ అనీ అంటారు.

వీటి అన్నింటిలో కూడా పరిశుద్ధ నరుడు అంతే పరిశుద్ధంగా వుండాలి.



పరిశుద్ధంగా వుంటూ తనలో జరుగుతున్న దానిని అలా చూస్తూ వుండాలి. చూస్తున్న దానిని ఆశించకూడదు, శాసించకూడదు. తెలియబడిన విషయం తన సొంత లక్షణంగా మారి తన ఖజానాలో పడటాన్ని నిమిత్త మాత్రంగా చూస్తుండాలి. తన ప్రేమని, భావాన్ని, ఆనందాన్ని, ఆసక్తినీ దేనినీ ఆధారం చేసుకోకుండా నిరాధారంగా నిలబడి వుండాలి.

అంటే ఆనందం లేదని వెతుక్కోవటం, ప్రేమని ఆస్వాదిస్తున్నామని భావించటం, జ్ఞానపరంగా విశ్లేషణ అందట్లేదని వెతుక్కోవటం లాంటి ఏమీ చేయకూడదు. ఇవన్నీ సొంత ఆసక్తులే కదా. ఆరోజు ఎలా వుంటే మేలో మన యజమానికి తెలుసు కాబట్టి అలా వుంచుతారు కానీ మన ఆసక్తికి, సంతోషానికీ తగ్గట్లు వుంచరు. ఈ దశల్లో జీవిలో వచ్చే మార్పులపై జీవి హక్కు వుండదు. అంటే తన ఆసక్తిని మార్పుపై రుద్దే ప్రయత్నం చేయకూడదు. ఒకే నిమిషంలో రకరకాలుగా changes వస్తూ వుంటాయి. అవన్నీ కేవలం గమనించటమే, గ్రహించాల్సిన పనిలేదు. ఇక్కడ వాటంతట అవే అహానికి adopt అయిపోతాయి. పరిశుద్ధ నరుడు వుండాలి, మార్పులను గమనించాలి కానీ మార్పులను గ్రహించకుండా వాటిలో జోక్యం చేసుకోకుండా పరిశుద్ధతని నిలుపుకోవాలి. ఈ దశల్లో పరిశుద్ధత ఇదే.

ఇక్కడ నరుడు కేవలం ఉంటాడు గమనిస్తూ. అంటే వున్నాడు అంటే వున్నాడు ఏమీ చేయడు. ఉనికిగా మారటం Start అవుతుంది.

## IX సాక్షి వద్ద పరిశుద్ధత:-

ఇక్కడ పరిశుద్ధ నరుడు పూర్తిగా ఉనికిగా మారిపోవాలి అంటే observe చేయటం లాంటి కనీసపు చర్య కూడా చేయకూడదు. అది ఎలాగో చూద్దాం!

తెలియబడుతున్న ప్రతీ లక్షణం అహానికి adopt అయి అహం ఆ లక్షణంగా

మారిపోతుంది. స్వస్వరూపంగా మారుతుంది. తనకు వచ్చే ఏ పరీక్షకు కూడా లొంగక ఏ నిందకూ జడవక వుంటుంది. తనని తను ఇతరులకి నిరూపించుకునే ప్రయత్నం చేయదు. సాక్షి అనే అవస్థ లక్షణం ఇది. కీర్తిని, మహిమని, ఐశ్వర్యాన్ని, శక్తి-యుక్తులనీ వేటినీ తన నిరూపణకు వాడదు. తనని తనే confirm చేసుకుని స్వస్వరూపంగా నిలబడి వుంది కాబట్టి దానికి ఎవరి మద్దతూ అక్కర్లేదు. so, ఎక్కడా పోటీ పడి, తన విద్వత్ ప్రదర్శించక సాక్షిగా వుంటుంది. ఈ సాక్షి వద్ద వున్న confirmations నే నరుడికి ఆస్వాదింప చేస్తుంది సాక్షి. అంటే నరుడు observation కూడా చేయడు. సాక్షే వాడికి అన్నీ గమనింప చేస్తుంది. నరుడు చూడక్కర్లేదు. సాక్షే వాడికి చూపుతుంది. అంటే పరిశుద్ధ నరుడిలో నుంచీ బాబా చర్య చేస్తారు. అంటే పరిశుద్ధ నరుడితో తన శక్తిని పూర్తిగా తెలుసుకుని సాక్షిగా వున్న బాబా జత కూడటం start అవుతుంది. సాక్షి అనే దశకి పరిశుద్ధ నరుడు observe చేయకూడదు. ప్రార్థించ కూడదు, ప్రేమించ కూడదు. అసలు ఏమీ చేయకూడదు. ఏ భారం లేక తేలికగా, అత్యంత తేలికగా "ఉన్నాను" అనే ఉనికిని కలిగి వుంటే చాలు. అంటే exist అయితే చాలు ఏమీ చెయ్యకుండా. నిరాధారంగా exist అవ్వాలి. అంటే ఉనికిగా ఉన్న జీవిలో బాబా జోడీగా నిలిచి వున్నారు.

**X ఇతర శ్రేష్ఠ దశలలో పరిశుద్ధత:**

తన శక్తి- యుక్తులకు తనే సాక్షిగా వున్న అహం, ఆ సాక్ష్యానికి అతీతంగా మారిపోతుంది.

అంటే ఎప్పటికీ అలా ఖజానాకి సాక్షిగా వుండదు. సాక్షికి అతీతంగా తన క్రీడలో వుంటారు. అనగా ఒక్కోసారి దేనినీ అంటించుకోక **అసంగుడిగా**, ఒక్కోసారి అన్నీ స్వయంగా చక్కపెడుతూ **అనిర్వచనీయంగా** వుంటారు. సాక్షి దశ నుంచీ వున్న అన్నింటినీ కలిపే నారాయణుడు అని మనం అంటున్నది.

ఇక్కడ ఉనికిగా వున్న నరుడు నారాయణుడి తగ్గట్లుగా మారుతూ వుండాలి. అంటే ఆయన అంటక అసంగుడిగా వున్నప్పుడు వీడు ఉనికిగానే వుంటూ అవసరానికి



స్పందించాలి. అలా శూన్యంగా ఉండిపోకుండా అవసరానికి correct గా స్పందించాలి. అలానే అనిర్వచనీయంగా అంతటా ఉన్న నారాయణుడితో అంతటా అన్ని స్థితులలోనూ వుండాలి. అంటే సూక్ష్మాతి సూక్ష్మంగా వున్న నారాయణుడితో అంతే సూక్ష్మంగానూ,

సర్వతా, సర్వాధారుడై, సర్వముఖంగా వున్న నారాయణుడితో అంతే widen గానూ నరుడు వుండటమే ఇక్కడ పరిశుద్ధత.

అంటే నరుడు బాబాలో, బాబాతో వుండగలడు. నరుడు బాబాలో సదా exist కాగలడు. ఇది real existance.

**నిరాధారంగా, ఉనికిగా exist అవుతున్న నరుడితో నారాయణుడు వుంటే,**

**సాక్ష్యాతీతంగా, అనిర్వచనీయ స్థితిలో వున్న నారాయణుడిలో అంతే flexible గా నరుడు exist అవుతున్నాడు.**

**ఈ రెండూ జరుగుతున్నది జీవిలోనే.**

జీవిలోని (ఇంద్రియాలు, మనసు, బుద్ధి, చిత్తం) అన్నీ పరిశుద్ధ నరుడిగా కాబడి క్రమేణా ఉనికిగా మారి, flexibility ని సాధించుకుని బాబాలో నిలబడితే,

జీవిలోని అహమే, ఆత్మగా, అటు తర్వాత బ్రహ్మంగా, తర్వాత శ్రీ బ్రహ్మంగా, తర్వాత పరబ్రహ్మంగా, తర్వాత అఖండ పరిపూర్ణ పరబ్రహ్మంగా, తర్వాత అన్నిటికీ సమిష్టి సాక్షిగా, సాక్ష్యాతీతంగా, అసంగుడిగా, అనిర్వచనీయమైన నారాయణుడిగా మారిపోయింది.

అంటే జీవిలోనే, నరుడు, నారాయణుల జోడీ వుంది.

అంటే జీవి లోపలే, నరుడిలో నారాయణుడు, నారాయణుడిలో నరుడూ రమిస్తూ రసమయం జరుగుతోంది.

ఇలాంటి రసమయాన్ని తనలో సదా జరగనిస్తే జీవే నిత్యజీవి.

జీవిలో పూర్తి స్థాయిలో వెలుగొందుతున్న నారాయణుడితో పాటు, అంతే పూర్తి స్థాయిలో flexible గా వెలుగొందగల జీవి ఎప్పుడూ వుంటూనే వుంటుంది. అంటే ఆ జీవిలోని నరుడూ ఎప్పుడూ నారాయణుడిలో వుంటూనే వుంటాడు. అంటే ఆ నరుడు ఎప్పుడూ శాశ్వతంగా వర్తమానంలోనే వుంటాడు. <u>నారాయణుడు ఎప్పుడూ వుండేవాడే. పైన చెప్పుకున్న నరుడూ శాశ్వత వర్తమానంలో వుంటాడు. అంటే, నర, నారాయణుల జోడీ ఎప్పుడూ వుంటూనే వుంటుంది.</u>

<u>పరిశుద్ధత ఇలా నర నారాయణుల అనుసంధానాన్ని శాశ్వతంగా చేస్తుంది.</u> ఇక్కడ ఈ దశలో పరిశుద్ధత ఎప్పుడూ నిలిచే వుంటుంది. నారాయణుడితో రసమయానికి అలవాటు పడ్డ జీవి దాని కోసం ఎప్పుడూ పరిశుద్ధంగా వుంటుంది. నారాయణుడే తన జోడీని (partner), అలా పరిశుద్ధంగా వుంచుతారు. తనలో రెండింటినీ చూస్తున్న జీవికి, భగవంతుడిని పొందాలన్న అన్వేషణా వుండదు! "నేనే భగవంతుడిని" అనే అహంకారమూ రాదు! **అంటే జీవి ఇహంలోనూ సుఖిస్తుంది.**

<u>శాశ్వత వర్తమానంలో సుఖించే జీవి ఇహలోకం, పరలోకం ఇక్కడ అక్కడ అనే భేదాలు వుంటాయా?</u>

ఈ నర-నారాయణుల జోడీ తనలో కలిగి వున్న జీవి పరిసరాలలో అంతా రసమయపు గుబాళింపే వుంటుంది. అదృష్టవంతులకి ఆ ఆస్వాదనా భాగ్యం కలుగుతుంది. ఆ ఆస్వాదనలో ఓలలాడుతూ అయినా సుఖించవచ్చు ఇహంలో! తన జీవితంలో స్వారీ చేస్తున్న నర-నారాయణులను చూస్తూ జీవి పులకిస్తుంది. జీవి తన స్వమాయ నుండీ విడిపించబడుతుంది.

ఇదంతా జరిగేది హృదయంలోనే కాబట్టి హృదయంలో బాబాపై భక్తి, ప్రేమ, ధ్యానం లాంటివి నిలపక పరిశుద్ధంగా ఖాళీగా వుంచాలి.

-గిరిధర్‌వాణి

